మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
శనివారం 11 మే 2024 | పేజీలు 8

- వచ్చే ఐదేండ్లలో 3 కోట్ల ఇండ్ల నిర్మాణాలు
- 70 ఏళ్ళ వయోవృద్ధులకు ఉచిత చికిత్సలు
- పదేళ్ళలో లక్షల కోట్లు స్వాహా చేసిన టిఆర్‌యస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరిట వసూళ్ళు
- నారాయణపేట బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోడీ









## జాతీయ భద్రతకు..
# మోడీ గ్యారంటీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** భారతదేశానికి అత్యంత కీలకంగా ఉన్న జాతీయ భద్రత అంశం మోడీ గ్యారంటీ అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికాస్ గ్యారంటీ, తమ రాష్ట్రీయ సురక్ష గ్యారంటీ, జాతీయభద్రత గ్యారంటీ ఖచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేట మినీ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ తిరిగి కేంద్రంలో అధికారంలోకి వస్తే వచ్చే ఐదేళ్ళ కాలంలో 3 కోట్ల కొత్త ఇంటి నిర్మాణాలు చేపడతాము అని హామీ ఇచ్చారు. అదేవిధంగా 70 సంవత్సరాల పైబడిన వయో వృద్ధులకు పూర్తిగా ఉచిత చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటాము అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే మోడీ సర్కార్ లక్ష్యం అని అన్నారు. డీకే అరుణ ఒకమహిళ ఆమెను ఓడించేందుకు ముఖ్యమంత్రి ఎలాంటి భాష మాట్లాడు తున్నారో తనకు తెలుసని, ఆయన భాషకు ఓటు రూపంలో సమాధానం చెప్పాలని మోడీ కోరారు. హిందూ దేవుళ్లను పూజించడం, అయోధ్యకు వెళ్లడం వారికి నచ్చడం లేదని, కాంగ్రెస్ ఫేక్ వీడియోలని ప్రచారం చేస్తోందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్, ప్రజలకు ఏదైనా చేస్తోంది అంటే అది ద్రోహం..నమ్మక ద్రోహమే అని అంటూ ధ్వజమెత్తారు.





2లో



## కాంగ్రెస్‌ను పడగొట్టేందుకు
# ఇంటిదొంగల కుట్రలు

- ఢిల్లీ సుల్తానులకు బానిస కారాదు
- లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కటైన బిజెపి, బిఆర్‌యస్
- 70 ఏళ్ళ తర్వాత ప్రాజెక్టు పూర్తికి అవకాశం
- మక్తల్ జనజాతర సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొంతమంది ఇంటిదొంగలు కుట్రలు పన్నుతున్నారు అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీ సుల్తానులకు బానిసై మహబూబ్‌నగర్ బిజెపి అభ్యర్థి డికె అరుణ కత్తులు పట్టుకొని మరీ ప్రభుత్వాన్ని పడగొట్టెందుకు చూస్తున్నారు అనిఆయన ఆరోపించారు. లోక్‌సభఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో జరిగిన జనజాతర బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. స్థానిక శాసన సభ్యుడు వాకిటి శ్రీహరి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ ఫర్నీకారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లావంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టగా ఇక్కడి ఎమ్మెల్యే పెద్దఎత్తున జనసమీకరణ చేశారు అని, నేడు అదేస్ఫూర్తితో తాను మొట్టమొదటి సారిగా సిఎంగా మక్తల్‌కు వచ్చిన సందర్భంలో పెద్దఎత్తున జనాలను సమీకరించి స్వాగతం పలికడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మక్తల్ నియోజకవర్గానికి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతం అయిన మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేసుకునేందుకు వీలుకలిగింది అన్నారు. ఈ జిల్లా వ్యక్తిగా ముఖ్యమంత్రి స్థాయిలో ఉంటే పార్టీలకు అథితంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాల్సింది పోయి బిజెపి అభ్యర్థి డికె అరుణ కత్తులు పట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టెందుకు కుట్రలు పన్నడం భాదకరం అన్నారు. గత పందేళ్ళ టిఆర్‌యస్

మిగతా 2లో





సూర్య
www.suryaa.com
శనివారం
11 మే 2024

## మోడీ గ్యారంటీ

(మొదటిపేజీ తరువాయి)

గత పది సంవత్సరాల కాలంలో కేంద్రం నుండి లక్షల కోట్ల నిధులను గత టిఆర్ యస్ ప్రభుత్వం దారి మ ళ్ళించి జేబుల్లోకి వేసుకున్నారు. ఇప్పు డు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అని చేస్తున్నది. తాను ఎవరి పేరుకూడా చేప్పకుం డానే తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్వసుళ్ళు అవుతుందని చెప్పగా ఇక్కడి ముఖ్యమంత్రి భుజాలు తడుముకుంటూ మీడియా సమావేశాలు నిర్వహించడం విడ్డూరం అన్నారు. టిఆర్యస్, కాంగ్రెస్ మక్కికి మక్కి సెంటూ సెం జిరాక్స్ కాపీ అంటూ ప్రధాని ఎద్దేవ చేశారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు నెలకొల్పమంటే తెలంగా ణను మాత్రం ఫేక్ మీడియా పరిశ్రమలు స్థాపించి తమ స్వార్థ రాజకీయాలకు వాడుకోవడం సోచనీయం అన్నారు. తెలంగాణ నుండి వసూళ్ళవుతున్న ఆర్ ఆర్ ట్యాక్స్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో గమనించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నదని విమర్శించారు. బిఆర్యస్ కాంగ్రెస్లు మహబూబ్నగర్ జిల్లాకు చేసింది ఏమి లేదు అని స్వార్థం కోసం ఆయా పార్టీల నేతలు మహబూబ్నగర్ జిల్లా పేరును వాడుకుంటున్నాయి అని విమర్శించారు. దేశ భవిష్యత్ కోసం బిజెపికి ఓటు వేయ్యాలి అని ఆయన కోరారు. ఈ బహిరంగ సభలో మహబూబ్నగర్ బిజెపి అభ్యర్థి డికె అరుణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటిదొంగల కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)



ప్రభుత్వ హయాంలో జూరాల స్థాయి పెరుగలేదు అన్నారు. ఇక్కడి ఏ ప్రాజెక్టులు కూడా పూర్తికాలదే. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ హెూదా కల్పించలేదు. ఈ ప్రాజెక్టు పేరుతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాదనాన్ని లూటీ చేశారు అని ఆయన ఆరోపించారు. 70 ఏండ్ల తర్వాత ఇక్కడి ప్రాజెక్టులు పూర్తిచేసుకునేం దుకు అవకాశం కలిగింది. మక్తల్లో 33 గ్రామాలకు రోడ్ సౌకర్యం, డిగ్రీకళాశాల ఏర్పాటు, మున్సిబ్ కోర్టు ఏర్పాటు జరగాలి అంటే కాంగ్రెస్ గెలువాలి. మహబూబ్నగర్లో డికె అరుణ గెలుస్తే ఎంది ఓడితే ఎంది. తెలంగాణకు నష్టం ఏమిలేదు. పాలమూరుకు అంతకంటే కష్టం ఏమి లేదు అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కేంద్రాన్ని మరోసారి ఏలేందుకు మతన్మోద రాజకీయాలు, దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతుండడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రాంతానికి మోడీ చేసింది ఏమేలేదు అన్నారు. లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బిఆర్యస్ నేతలు బిజెపితో కుమ్మక్కయ్యారు అని ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ఆయన విమర్శించారు.

## పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహనే పోలీస్ లక్ష్యం :ఎస్సై వెంకటేష్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్, %శ్రూ% ఆదేశాల మేరకు ఇటిక్యాల మండలంలోని ఉదండపూర్ గ్రామా%శీ%లో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 13 వ తేదిన జరగబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు, లేకుండా, ఏలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ధైర్యంగా ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ,ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కూడిన ఐటిబిపి సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఐటిబిపి ఇన్స్పెక్టర్ కైలాస్ రామ్, మండల పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రిసీవింగ్ కేంద్రాల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

### - ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రిసైడింగ్ అధికారులతో ఎన్నికల సామాగ్రిని స్వీకరించాలి

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రిసీవింగ్ కేంద్రంలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిసీవింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న ఎన్నికలు ముగిసిన అనంతరం నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డులో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోలైన ఈవీఎంలు, ఎన్నికల మెటీరియల్ తదితర ఎన్నికల సామాగ్రిని రిసీవింగ్ సెంటర్ లో విధులు నిర్వహించే సిబ్బంది అత్యంత జాగ్రత్తగా పకడ్బందీగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికతో చేసుకోవాలని ఎఆర్ఓలకు సూచించారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులతో స్వీకరించే ఎన్నికల సామాగ్రి పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల నియమ నిబంధన ప్రకారమే ప్రతి అంశాన్ని ముందుగా పరిశీలించి ఎన్నికల సామాగ్రిని స్వీకరించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారుల పి.ఓ డైరీ, ఫారం-17ఏ, 17సి పరిశీలించి స్వీకరించాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన రిసీవింగ్ కేంద్రాలలో సిబ్బందికి నియోజకవర్గాల వారిగా కేటాయించిన వివరాలను రిసీవింగ్ ప్రక్రియను స్వీకరించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారుల నుంచి ఎన్వలప్ ఒకటి, రెండు, మూడు పత్రాలతో పాటు ఈవీఎం పేపర్స్ స్కూటీని డాక్యుమెంట్స్, స్టాటిటరి కవర్స్ జాగ్రత్తగా పరిశీలించి స్వీకరించాలన్నారు. నాన్ స్టాట్యిటరీ కవర్స్ను విడిగా స్వీకరించాలన్నారు. రిసీవింగ్ కేంద్రాల్లో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రిసైడింగ్ అధికారులతో ప్రతి పోలింగ్ సంబంధించిన పూర్తి వివరాలతో సామాగ్రిని స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ఏఆర్వోలు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓడిన గెలిచిన ప్రజాక్షేత్రంలోనే ఉంటాము

### - దేవరకద్ర వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ప్రజా క్షేత్రంలో గెలుపు ఓటమిలు సహజమని, అధికారంలో ఉన్న లేకున్నా, ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటామని వైస్ ఎంపీపీ అన్నారు. శుక్రవారం మేజర్ న్యూస్ తో తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల అభివృద్ధి సంక్షేమ పాలనకు మద్దతు తెలిపి, మహబూబ్నగర్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మరియు నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు కూడా, ప్రతి బిఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహబూబ్నగర్ బిఆర్ఎస్ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థి తరపున ప్రతిరోజు గ్రామ గ్రామన ప్రచారం నిర్వహిస్తున్నాం అని వైస్ ఎంపీపీ అన్నారు. అబద్ధపు హామీలతో ప్రలోభాలకు గురిచేసి, అధికారం చేపట్టి గడిచిన 5 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తి చేయలేదని ,కేసీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా అడ్డుకునేందుకు ఇదంతా చేస్తున్నారని తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటమిలు సహజమైన విషయాన్ని ప్రతి నాయకుడు కార్యకర్త గ్రహించాలని తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. మనందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజల సహకారం కూడా తోడవుతుందని విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ప్రజల తీర్పును మనందరం గౌరవించాలని, ఎన్ని ఇబ్బందులు ఎదురైన, ప్రజల కోసం, ప్రజా క్షేత్రంలోనే ఉంటూ, పార్టీ శ్రేణులకు ప్రజల పక్షాన నా వంతుగా పనిచేస్తానని అన్నారు. పార్టీ కి మనమందరం అండగా ఉంటే, మనకు కూడా పార్టీ అండగా నిలుస్తుందని, తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటమిలు సహజమని తీర్పుని దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రేపు జరగబోయే 13న మన్నే శ్రీనివాస్ రెడ్డి మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి కొరకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, రెండు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని,కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం

### - వృద్ధులకు సంచార వైద్య సేవలు - రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలంలోని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో, గ్రామ యువత, వైద్య సిబ్బంది సహకారంతో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛంధ రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ యూత్ కన్వీనర్ కుమార్ తెలిపారు అనంతరం గ్రామంలోని వృద్దులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు అందించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో రక్తం కొరత ఉంటుందని గ్రహించి రక్త దానం చేయుటకు యువత ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.కె. సుధాకర్ లాల్ , జిల్లా కార్యదర్శి సి రమేష్ రెడ్డి పిలుపు మేరకు గ్రామ యువకులు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ రక్త దానం శిబిరంలో 42 మంది యువకులు రక్తదానం చేయడం జరిగిందని రక్తదాన శిబిరం తో పాటు గ్రామంలోని వృద్దులకు రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని. ఈ వైద్య శిబిరంలో 58 మంది వృద్దులకు బిపి. షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు,టానిక్ లు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కృష్ణా రావు, ఏ.ఎన్.ఎమ్. నిరంజనమ్మ, గ్రామ జేయువత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎగ్జిట్ పోల్ పై నిషేధం

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** భారత దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు కొన్నిచోట్ల అసెంబ్లీ బై పోల్ పూర్తి అయ్యే వరకు మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేధిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారి చేసినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 4వ విడతలో తెలంగాణ రాష్ట్రంలో మే, 13 న 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి బైపోల్ నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన మరో మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6.00 గంటలకు ముగుస్తుందని అందువల్ల జూన్1 సాయంత్రం 6.30 గంటల వరకు అన్ని మీడియా వ్యవస్థలు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా వెలువరించే ఎగ్జిట్ పోల్ ను నిషేదించినట్లు తెలిపారు. 48 గంటల నుండి అనగా మే, 11 సాయంత్రం 6 గంటల నుండి ఆర్.పి యాక్ట్ 1951 ప్రకారం ఒపినియన్ పోల్ పై కూడా నిషేధం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తూ.చ.తప్పకుండా పాటించాలని తెలిపారు.

## బీఎస్పి నుండి బీఆర్ఎస్‌లో చేర్చుకున్న ఎంపీ మన్నే



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబుపేట బిఎస్పి పార్టీ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదిరాజు వైస్ ప్రెసిడెంట్ గిరితో పాటు కొందరు బీఎస్పీ నాయకులు శివకుమార్ శరత్ స్వామి కుమార్ సోను నవీన్‌లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయింది అదేవిధంగా కేంద్రంలో బడుగు బలహీన వర్గాలను పట్టి పీడిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు శ్రీరామరక్ష అని నేడు మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు రాంప్రసాద్ మెండె లక్ష్మయ్య సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని తాళం కేరి, అడవి సత్యారం, పెగడబండ, గ్రామాలలో వివిధ పార్టీకి చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశిచంద్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలోకి చేరికలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలోకి 100మంది టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు చేరిక. అచ్చంపేట మండల పరిధిలోని చెంచు పలుగుతాండా ఘన్పూర్ పలకపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఎంపీ పోదుగంటి రాములు సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా చేయడమే ఏకక లక్ష్యంగా. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భారత్ ప్రసాద్ గెలుపు కొరకై బిజెపి పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు.

## చేతనకు పియు పిహెచ్డి అవార్డు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో మైక్రో బయాలజీ విభాగం యందు డాక్టర్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో మైక్రోబియల్ ప్రొడక్షన్ అఫ్ పెక్టినసెస్ ఫ్రాం అస్పర్గిల్లస్ నైజెర్ ఫర్ ఫ్రూట్ జ్యూస్ క్లారిఫికేషన్, రైపీనింగ్ అండ్ పీల్ డిగ్రాడేషన్ అనే అంశం పై ఆదోని చేతన పీహెచ్డీ పూర్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి శ్రీనివాస్ ముంజం ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా వ్యవహరించి పిహెచ్డి వైవ-వోస్ పూర్తి చేశారు. చేతన తండ్రి వేద వ్యాస్ రావు, అమ్మ-వనజ వృత్తి వ్యవసాయం. ఆమె మలక్ పేట్, హైదరాబాద్ లో ఉంటారు. షాద్నగర్ పబ్లిక్ స్కూల్లో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ శ్రీవాణి కాలేజీలో, డిగ్రీ నోబుల్ డిగ్రీ కాలేజీలో, పీజీ ఎంఎన్ఆర్ కాలేజ్‌లో పూర్తి చేశారు. 2012లో మైక్రోబయాలజీ సబ్జెక్టులో సెట్‌లోఅర్హత సాధించి 2017లో పాలమూరు యూనివర్సిటీలో పిహెచ్డి అడ్మిషన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో పొందారు. ఆమె చేసిన పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం టీఎస్ డబ్ల్యూ ఆర్‌టిడిసిడబ్ల్యూ -జగద్గిరి గుట్టలో డిగ్రీ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి, లక్ష్మి కాంత్ రాథోడ్, హెచ్‌ఓడి డాక్టర్ శాంతి ప్రియ, ప్రొఫెసర్ నాగభూషణం, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ కిషోర్, ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ చేతన ను శుక్రవారం అభినందించారు. చేతన మాట్లాడుతూ, పీహెచ్డీ పూర్తి చెయ్యడానికి గురు వులతో పాటు భర్త రాఘవేందర్‌కూతురు సహస్రఎంతగానో సహకరించారని అన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాన్ లోకల్ వ్యక్తులను బయటికి పంపండి - బిఎస్పీ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాన్‌లోకల్ వ్యక్తులను వెంటనే పంపించాలని బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా ఏఎస్పీ కి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, ఎన్నికలు జరిగే 48 గంటల ముందు నాన్ లోకల్ వ్యక్తులు, ఆయా ప్రాంతాలను వదిలి పెట్టి వెళ్ళాలనే నిబంధన ఉందనే విషయాన్ని పరిగణలోనికి తీసుకుని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాన్ లోకల్ వ్యక్తులను నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రాంతం నుండి బయటకు పంపాలని కోరారు. నాన్ లోకల్ వ్యక్తులు ఇక్కడే గనక ఉంటే ఓటర్లను ప్రలోభ పెట్టే పనులు చేయడంలో పూర్తి స్థాయిలో నిమగ్నం అవుతారని తెలియజేశారు. కాబట్టి తక్షణమే నాన్ లోకల్ వ్యక్తులను గుర్తించి, చర్యలు చేపట్టి బయటికి పంపాలని వినతి పత్రం అందజేశారు. నాన్ లోకల్ వ్యక్తులు నివాసం ఉంటున్న అద్దె ఇండ్లు, హొటల్స్ తనిఖీ చేయాలని అధికారులకు తెలియజేశారు. రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా ఏఎస్పీ సానుకూలంగా స్పందించి తప్పకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. అట్లాగే సువిధ యాప్‌ను విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కార్యదర్శి రాంచందర్, %జుజ% మెంబర్ రాము, నాయకులు మధు, బోనాసి భాస్కర్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ ప్రసాద్ గెలుపు ఖాయం - కేంద్రమంత్రి డా. యల్ మురుగన్



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** బీజేపీఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు ఖాయమని కేంద్రమంత్రి డా.యల్ మురుగన్ అన్నారు. కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా నిర్వహించనున్న విజయ సంకల్ప సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించిన మండల అధ్యక్షులు సమావేశంలో కేంద్రమంత్రి డా.ఎల్. మురుగన్ మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ లక్ష్యం ఆప్ కీ బార్ చార్ సవ్ పార్ సీట్లలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం ఉండనున్నదని బిజెపి గెలుపు ఎప్పుడో ఖరారు అయిపోయిందని, మెజార్టీ దిశగా నేడు విజయ సంకల్ప సభ నిర్వహిస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో 400కు పైగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు బిజెపి గెలవబోతుందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడిపోతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని తప్పుడు ఆరోపణలు ,మార్ఫింగ్ వీడియోలతో అడ్డంగా దొరికిపోయి తెలంగాణ రాష్ట్ర ప్రజల గౌరవాన్ని మూసి పాలు చేశాడని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో భరత్ ప్రసాద్ గెలుపుతో వనపర్తి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులకు అధిక ఆదాయం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో యువతకు ఉపాధి అవకాశాలు దొరకనున్నాయని, నేడు జరగబోయే బిజెపి కేంద్ర హొం సహకార శాఖ అమిత్ షా విజయ సంకల్ప సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్కా రఘునందన్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి ,అసెంబ్లీ ప్రబారి కంది హరి ప్రసాద్, అక్కల రామన్ గౌడ్, జ్యోతి రమణ, వెంకటేశ్వర్ రెడ్డి, సీతారాములు, కుమారస్వామి, బాశెట్టి శీను, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి, మనీ వర్ధన్ సాగర్, అశ్విని, రాధా, సుమిత్రమ్మ, రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, బచ్చు రాము, సంభ వెంకటేష్, నారాయణ, నవీన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తిరుపతయ్య, అజయ్, వెంకటస్వామి, ఆంజనేయులు, ఖలీల్, ఓం ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు

## బీసీలను నట్టేట ముంచిన బీజేపీని ఓడిద్దాం : బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**పాలమూరు మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఓబీసీకి చెందిన ప్రధానిగా మోడీ ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు, దేశవ్యాప్తంగా 'ఇండియా' కూటమికి బీసీలంతా స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారన్నారు. బిజెపి పాలనలో చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే సామాజిక ఆర్థిక సమగ్ర కులగణన అంశంపైనే మొట్టమొదటి సంతకం చేసి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, సామాజిక రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత తదితర డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చడంతో పాటు వాటిని అమలు చేస్తామని వాగ్దానం ఇచ్చినందున బీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా నిలబడాలన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోనే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని, అందుకోసం ఆ కూటమిని అధికారంలోకి తేవడానికి బీసీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, దోమ పరమేష్, బండి మల్లేష్, సంపత్ కుమార్, మహిందర్ నాయుడు, మ్యాదరి రాజు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

### - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. శుక్రవారం రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, అంబేద్కర్ చౌక్, కూరగాయల మార్కెట్, లేబర్ అడ్డ, బసవన్న గడ్డ మసీదు, న్యూ బస్టాండ్, మర్రికుంట, బాలుర కళాశాల క్రీడా మైదానం , వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. న్యూ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ బాయ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, వనపర్తి బస్ డిపో మేనేజర్ వేణుగోపాల్ ,సఖి కేంద్రం నిర్వాహకులు కవిత పాల్గొని ప్రయాణికులకు బాల్య వివాహం చేయడం ద్వారా కలిగే నష్టాలు ,చట్టపరంగా విధించే శిక్షల గురించి వివరించారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికుల చేత బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ నిర్వహించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి బాల్య వివాహ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సిబ్బంది కల్పన, కొమ్మ చంద్రశేఖర్, తోట కన్నన్ కుమార్, రాజశేఖర్, హరికృష్ణ, రజనీకాంత్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి, మింత రోజ్ పాల్గొన్నారు.

## డేగవత్ రవి నాయక్ జన్మదిన సందర్భంగా ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి



**బాలానగర్ మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు డేగావత్ రవి నాయక్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శుక్రవారం ఈమెరకు పార్టీ యువనేత చించోడు అభిమన్య రెడ్డి సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు రవినాయక్‌ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమన్యురెడ్డిశాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రవి నాయక్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ మరియు అప్పంపల్లి యువకులు పెద్ద ఎత్తున కర్ణాటక కోలార్ ఎంపీ మునిస్వామి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ లో చేరారు. వారిని బిజెపి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన కర్ణాటక కోలార్ ఎంపీ మునిస్వామి, ప్రశాంత్ రెడ్డి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరకాలం గా మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోస్ పల్లి ప్రతాప్, బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బీజేవైఎం రాఘవేందర్ గౌడ్, బడుగుల రాజు, గుమ్మడాల శ్రీనివాసులు గౌడ్, వడ్ల బాలరాజు, శివా చారి, కోట్ల శ్రీను, అనిల్ యాదవ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు నీలి చందు, రవి నాగరాజు, భరత్ నీలి అశోక్, మహేష్ ,బాలరాజ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, శేరి వేణు, కావాలి మహేష్, శ్రీను, కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల బిజెపి నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఫుట్బాల్ షూస్ టీ షర్ట్స్ వితరణ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సమ్మర్ క్యాంపు విద్యార్థులకు గోపాల్పేటకు చెందిన కరేటే మాస్టర్ జయరామ్ నిఖిల్ యాదవ్ ఫుట్బాల్ షూస్ టీ షర్ట్స్ 21 మందికి వితరణ చేశారు దాదాపు వీటి విలువ 10 వేల రూపాయలు ఉంటుందని హెచ్ఎం రమాకాంత్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి సురేందర్ రెడ్డిలో తెలిపారు జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని నిఖిల్ యాదవ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. క్రీడాకారులు అభినందనలు తెలిపారు

## జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ,యూత్ అధ్యక్షుడు పల్లె సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప మాస్టర్, నారాయణ, వివేకానంద, చరణ్, అంజప్ప, బుడ్డప్ప, చందు, శరణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా టిపిసిసి మెంబర్ దత్తాత్రేయ జన్మదిన వేడుకలు

### - హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**బాలానగర్ మేజర్ న్యూస్:** టిపిసిసి నెంబర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి, బాలనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందమూని దత్తాత్రేయ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఈ మేరకు రాజాపూర్ మండల సమీపంలోని బంగారం మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుక కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు నాయకుల సమక్షంలో దత్తాత్రేయ జన్మదిన కేక్‌కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం బాలనగర్ జర్నలిస్టులు లక్ష్మణ్ నాయక్, శేఖర్ రెడ్డి, బసవరాజ్, మల్దే శ్రీశైలం తదితరులు దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దత్తాత్రేయ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ ఐజ జన జాతర భారీ ర్యాలీని జయప్రదం చేద్దాం : కాంగ్రెస్ నాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు ఉదయం 6:30 గంటలకు %ూ×జజ% కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ %ూూ% సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండు, ఓల్డ్ పోలీస్ స్టేషన్, సంత బజార్, ఎస్సీ కాలనీ, నీలకంఠ రాయుని గుడి మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించబడును కావున కార్యకర్తలు అభిమానులు నాయకులు, రైతులు, రైతు సంఘ నాయకులు, మహిళలు, యువకులు అందరూ సకాలంలో రావాలని ర్యాలీని విజయవంతం చేయాలని, రాష్ట్ర కాంగ్రెస్ సెక్రటరీ మాస్టర్ షేక్షావలి ఆచారి, కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ పివి మోహన్, ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్, ఐజ(తెలంగాణా )మండల్ ఏఐసీసీ అబ్జర్వర్ రాజు జెమ్ ఖండికర్లు పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు మండల అధ్యక్షులు పట్టణ నాయకులు పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు అందరూ సకాలంలో పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నారు.

## పీయూ నుంచి పిహెచ్డి పట్టా అందుకున్న శ్రీనివాసరావు



**మహబూబ్ నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో మైక్రోబయాలజీ విభాగం డాక్టర్ ఎన్ కిషోర్ పర్యవేక్షణలో ఎమ్ శ్రీనివాసరావు అల్లివియేషన్ అఫ్ డ్రాట్ స్ట్రెస్ ఇన్ కాప్సికం అన్నుమ్ మరియు సైమోపసిస్ టేట్రగోనోలోబ బై యూజింగ్ ప్లాంట్ గ్రోత్ ప్రమోటింగ్ బాక్టీరియా అనే అంశం పై పీహెచ్డీ పూర్తి చేశారు. శ్రీనివాస రావును శుక్రవారం పియువిసి రాథోడ్, అధికారులు అభినందించారు .కాకతీయ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ శ్రీనివాస్ ముంజం ఎఎక్సటర్నల్ ఎగ్జామినర్ గా హాజరై వైవ వోస్ పూర్తి చేశారు.శ్రీనివాస రావు నాన్న -శ్రీరాములు, అమ్మ -నూకాలమ్మ, వ్యవసాయ కుటుంబం, గ్రామం కాపూరి వారి పేట, డా బి. ర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు. ఆయన జవహర్ నవోదయ విద్యాలయలో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిగ్రీ -ఐడియాల్ డిగ్రీ కాలేజీ కాకినాడలో, పీజీ ఆంధ్ర యూనివర్సిటీలో పూర్తి చేశారు. 2009లో సిఎస్ఐఆర్ లో నెట్ లో అర్హత సాధించి ఏపీపీఎస్సి ద్వారా డిగ్రీ లెక్చరర్ గా నియామకం అయ్యారు. 2017లో డాక్టర్ ఎన్ కిషోర్ ఆధ్వర్యంలో పీహెచ్డీ అడ్మిషన్ పొందాడు. ఈయన చేసిన పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్, హెచ్ఓడి శాంతి ప్రియ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఓ ఎస్డీ టు విసి, ప్రొఫెసర్ నాగభూషణం, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ డాక్టర్ కుమారస్వామి డాక్టర్ అంకం భాస్కరు తదితరులు అభినందించారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ, తన పీహెచ్డీ పూర్తి చెయ్యడానికి సహకరించిన మా గైడ్ కిశోర్, గురువులకు, భార్య జెస్సి ప్రమీల మరియు కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

## ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పాలన తోనే సాధ్యం

### - డిసిసి జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని డిసిసి జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధు సూధన్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ. చల్లా వంశీ చందర్ రెడ్డి నీ గెలిపించాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు, అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని %మీాజ% ఎన్నికల కోడ్ కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు 150 ఇస్తామని తెలియజేశారు.ల ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి సోహెల్ సెట్ జియా సెట్ విష్ణువర్ధన్ రెడ్డి నిసర్ సెట్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి. అప్పపల్లి సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు మహిమూద్. మాజీ కో ఆప్షన్ సభ్యులు జి .జి.పౌలు. దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమోదు

### - మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** అబద్ధపు ఆమిళ్ళతో ప్రజలను మభ్యపెట్టి మోసాలు చేస్తున్నారు తప్ప ఏ ఒక్కటి నెరవేరలేదని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.దేవరకద్ర నియోజకవర్గం పార్లమెంట్ ఇన్చార్జి పల్లెల రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజలకు రైతులకు న్యాయం జరగాలన్న సంక్షేమ పథకాలు అందాలన్నా మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే వస్తేనే అ౦దుతాయి.అని. కావున ఈ ఎంపీ ఎలక్షన్లో మన మనే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందలన్న తెలంగాణ ప్రభుత్వమే రావాలని వారు అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఇలా ఎన్నో పథకాలు పెట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వమే అని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు దేవరకద్ర నియోజకవర్గ పార్లమెంట్ ఇన్చార్జి పల్లెల రవికుమార్ దేవరకద్ర మండల అధ్యక్షులు జెట్టి. నరసింహారెడ్డి. మాజీ. మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు. మాజీ మండల అధ్యక్షులు. శ్రీకాంత్ యాదవ్. మూడ సభ్యులు. కర్ణం రాజు.పట్టణ అధ్యక్షులు మున్నూరు బాలరాజు దోకూర్ నరేందర్ రెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ ఉమా గారి వెంకటేష్. నాయకులు.యూత్. అధ్యక్షులు..యుగంధర్ రెడ్డి . శిల్మ రెడ్డి. తెరాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### - జిఎంఆర్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో కలిశామని వారు తెలిపారు. దేవరకద్ర పట్టణానికి చెందిన. బీఆర్ఎస్ నాయకులు, దేవరకద్ర మాజీ ఉపసర్పంచ్ కమ్మరి బాలస్వామి, కోట్ల అంజి, చిన్న కుర్మన్న, కోట్ల రాములు, గొల్లపూరం రాజేశ్వర్ రెడ్డి, కోట్ల బిక్షపతి, రమణ, నరేష్ చారీ, రఘునాథ్ రెడ్డి, అభిలాష్, కోట్ల భగవంతు తదితరులు దేవరకద్ర ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారు తెలిపారు వారి వెంట దేవరకద్ర.మాజీ. జెడ్పిటిసి లక్ష్మి కాంత్ రెడ్డి .అంజన్ కుమార్ రెడ్డి .కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య కు భద్రత కల్పించాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు భద్రత కల్పించాలని బిసి సేన నాయకులు డిమాండ్ చేశారు. బీసీసేన కార్యాలయంలో శుక్రవారం మండలకమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. బీసీసేన మండలప్రధాన కార్యదర్శి గౌడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలోఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ తరపున ప్రచారం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పై గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు,ఆర్ కృష్ణ య్యపైన జరిగిన దాడి వెనక ఉన్న కుట్ర దారులను గుర్తించి తగిన చర్యలు తీసు కోవాలని, శాంతిభద్రతల వైఫల్యం వల్లే దాడి జరిగిందని, ఆర్ కృష్ణయ్యకు కేంద్ర ప్రభుత్వం భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గౌడుగు నరసింహులు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, లింగంపేట్ శేఖర్, నియోజకవర్గ కార్యదర్శి, రామస్వామి, వెంకటేష్, శివశంకర్, కావాలి రాములు, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్ రెడ్డిని సన్మానించిన సభావట్ శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్ :** కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, హర్షవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఆయన నివాసం లో డీఎస్సీ 2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభావట్ శ్రీనివాస్ నాయక్ సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎస్సీ 2008 సెలెక్టెడ్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలిపామని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. హర్షవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నగేష్, లక్పతి నాయక్, సతీష్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండ లం రాచాలపల్లి తండాలో శుక్రవారం ఎక్సైజ్ అధికారు లు నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాలు దాడులలో 15 లీటర్ల నాటు సారా, 205 కేజీల పటిక, 20 కేజీల బెల్లం, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు, 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు, నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ పేర్కొన్నారు, ఎక్కడైనా నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సిఐ వెంకటరెడ్డి హెచ్చరించారు, దాడులలో ఎక్సైజ్ ఎస్సై మురళి, సిబ్బంది మహేష్, రాఘవేంద్ర, బిక్షపతి, భీమమ్మ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

### - బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆది రమణ రెడ్డి



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం సహకరించాలని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆది రమణ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలోని బంగారం మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో బాలనగర్ మండలానికి చెందిన భీమన్ రాజు, ప్రేమ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులకు పార్టీ కండువాలు వేసి ఆది రమణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు సాధారంగా ఆహ్వానించారు. పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డికి భారీ మెజార్టీని కట్టబెడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింలు, మురళీధర్ రెడ్డి, పూర్యా శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్, రమేష్ నాయక్, రఫిక్ భాయ్, మక్బుల్, నరేందర్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆర్ కృష్ణయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం రోజున జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ లోని వైయస్సార్సీపి పార్టీ మద్దతుగా ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాట్లాడుతున్న సందర్భంలో కొందరు గుర్తు తెలియని దుండగులు రాయితో దాడి చేయడంతో ఆర్ కృష్ణన్న వీపు పై గాయం కావడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, రాయి విసిరిన నిందితులను వెంటనే పట్టకొని కఠినంగా శిక్షించాలని, ఈ దాడి బీసీ సమాజం పైన జరిగిన దాడిగా భావించాల్సి ఉందన్నారు, విమర్శలు ప్రతివిమర్శలు చేసుకోవాలి కానీ ఇలా రాళ్ల దాడులు చేసి ప్రాణాలు తీసేంతవరకు కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు, ఆర్ కృష్ణయ్య 50 సంవత్సరాలుగా బీసీ ఉద్యమాన్ని పరిచయం చేసి ఎంతోమంది బీసీ ఉద్యమకారులను నాయకులుగా తయారు చేసి బీసీలు లేకపోతే రాజకీయ మనుగడ లేదని చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఉండాలని జనామ దామాషా ప్రకారం బీసీ కులగణన జరగాలని ఎన్నో పోరాటాలు చేసి అధికారంలో ఉన్న ప్రభుత్వాల నుండి ప్రజలకు గాని, విద్యార్థులకు గాని, ఉద్యోగస్తులకు గాని ఇలా అన్ని వర్గాలకు సంబంధించి ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు నిధులు ప్రజలకు చేరే విధంగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు, అలాంటి గొప్ప వ్యక్తిపై దాడి చేయడం చాలా దారుణం అన్నారు, నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోజిల్లా నాయకులు కుంభం మల్లేష్ గౌడ్, గంగాధర్ మధు కాంత్ అంజయ్య గౌడ్ నిరంజన్ అంజి యాదవ్ లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.

# దొండాయిపల్లిలో బాలల హక్కులు రక్షణ చట్టలపై అవగాహన



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని దొండాయిపల్లి గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ, వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ నరేందర్ ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు, బాల్యవివాహ నిషేధ చట్టం – 2006, ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయరాదన్నారు, నిబంధనలను పాటించకుండా బాల్య వివాహాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2012, బాలకార్మిక నిషేధ చట్టం, బాలల అక్రమ రవాణా నిరోధక చట్టం, మంచి, చెడు స్పర్శ లాంటి అంశాలపై అవగాహన కల్పించారు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు చదువించడం కోసం స్పాన్సర్ షిప్ పథకం ద్వారా అందిస్తున్న సేవలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సర్వీసులు, అత్యవసర సమయంలో బాలల కోసం ఉపయోగించే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098,112,100 అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి - సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్ జైవన్షి అన్నారు. ఈనెల 13న పోలింగ్ సందర్భంగా జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి సంతోష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు. ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోలింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాలతో పాటు, అవగాహన కల్పించడం జరిగినందున ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా విధులు నిర్వహించేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి సకాలంలో అందజేసి రూట్ల వారీగా పోలింగ్ బూత్ లకు చేరుకునేలా చూడాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడి స్ట్రాంగ్ రూములను, పోలింగ్ సిబ్బందికి అందజేసే మెటీరియల్ ను అధికారులు పరిశీలించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గల 228, 229, 230 పోలింగ్ బూత్లను అధికారులు పరిశీలించారు.

# రైతు బీమా 5లక్షల చెక్కును అందజేసిన గట్టు ఎంపీపీ జె.విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండలం పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన రైతు ఈరన్న రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు వారి కుటుంబ సభ్యులకు భార్య సుజాత కు ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా రైతు బీమా చెక్కు ద్వారా 5 లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు.ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకున్న గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా ద్వారా లబ్ది సహాయమందినందుకు కేసీఆర్ కి గౌరవ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు, చిన్నగోవిందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న వెంకట రాములు సోమశేఖర్ లక్ష్మన్న గురన్న దాసరి రాములు కర్రెప్ప నరసింహులు శేషాద్రి వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు ఘన సన్మానం



**పాలమూరు మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రంలోని జామియ మజీద్ లో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది పవిత్ర హజ్ యాత్ర కు వెళుతున్న పలువురు యాత్రీకులను ఘనంగా సన్మానం చేశారు. యాత్రీకులను మహెరుమాలు, పూలమాలలతో సత్కరించారు. ప్రతినిధులు మాట్లాడుతూ తమ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది హజ్ యాత్ర చేస్తున్న వారిని ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. హజ్ యాత్రలో దేశ ప్రజల క్షేమం కోసం ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో మతపెద్ద మౌలానా సఫీర్ అహ్మద్, మజీద్ కమిటీ అధ్యక్షులు అహ్మద్ సనా, ఉపాధ్యక్షులు అమీనుద్దీన్, కార్యదర్శి అబ్దుల్ జకీ, మహ్మద్ ఇసాక్, సుల్తాన్ అలీ, కలీం, జహంగీర్ పాషా ఖాద్రీ, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి రెండు నిండు ప్రాణాలు బలి



**బిజినాపల్లి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా బిజినాపల్లి మండలం ముంగనూరు గ్రామంలో గురువారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. అక్రమ సంబంధంతో రెండు నిండు ప్రాణాలు బలైన సంఘటన మంగనూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి సంఘనమోని వెంకటయ్య తన రెండో భార్య అయినటువంటి తారకమ్మ అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు విన్నవించిన తీరు మార్చుకోలేకపోవడంతో మళ్లీ భర్త వెంకటయ్య(45)కు కోపోద్రికుడైన గురువారం రాత్రి రెండు గంటల సమయంలో తారకమ్మ(34) నిద్రిస్తుండడం చూసి ఆమె తలను బండ కేసు కొట్టడంతో తల పగిలి రక్తస్రావంతో మృతి చెందడం జరిగింది. అది గమనించిన భర్త ఆందోళనకు గురై వెంకటయ్య తాను ఇంట్లో ఉన్న ఒక తాడును తీసుకొని గ్రామ చెరువు కట్ట శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి మరో భార్యతో పాటు ఐదు మంది సంతానం ఉన్నారు ఇలా ఉండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆ ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై మృతుని తమ్ముడు రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగ శేఖర రెడ్డి తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోయి లదిన్నె గ్రామానికి చెందిని బిజెపి భూత్ అధ్యక్షుడు కరుణాచారి ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబానికి 20000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బీజేపీ నాయకులు ఈ కార్యక్రమం లో నరసింహులు వేణుగోపాల్ రెడ్డి బీకే శ్రీను రవీందర్ రెడ్డి దేవరాజ్ తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోది సభలో అస్వస్థతకు గురైన మహిళ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో జరిగిన శుక్రవారం బిజెపి జనసభ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో వేలాది సంఖ్యలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు జన సంద్రోహం లో ఒకరినొకరు తోచుకోవడం జరిగిన సమయంలో గాలి ఆడక ఓ మహిళా కొంత అస్వస్థత గురైంది. సభకు ప్రధాని నరేంద్ర మోడీ మొదటి సారి నారాయణ పేట జిల్లా కేంద్రానికి రావడం పెద్ద ఎత్తులో ఊహించికన్న ఎక్కువ సంఖ్యలో జనాలు సభకు తరలి రావడం జరిగింది. అధికారులు కూడా కట్టడి చేయలేకపోవడంలో కొంత విఫలం చెందారని సభలో తగిన ఏర్పాట్లూ సరిగా చేయలేదని, కనీసం అందుబాటు లో మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని సభకు వచ్చిన వారు కొంత అసహనం వ్యక్తం చేసారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

**మాగనూరు మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోని నేరడగం శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమటంలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సిద్ధ లింగేశ్వర మహాస్వామి బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ ఎల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి, రాజుల అశిరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, ఈశ్వర్, శ్రీనివాసులు, మంజునాథ్, వివిధ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని గుండప్ప కాంపౌండ్‌లో 891వ బసవ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన అన్ని వర్గాలను అన్ని మతాలను సమానంగా చూశారన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగయత్ సభ్యులు రాష్ట్ర సంగీత అకాడమీ మాజీ చైర్మన్ బాధిమి శివకుమార్, ముంద్రతి శివకుమార్, జీవన్ గుండప్ప , అమర్నాథ్, రవిశంకర్, రజిని, గణేష్, అశోక్, సురేష్, ఇది పెంటయ్య, ధృవ, శశాంక్, పాల్గొన్నారు.













**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వీర శైవ లింగాయత్ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మబసవేశ్వర పూజా కార్యక్రమాలు నిర్వహించారు సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడనీ ప్రజలను కుల మతాల అతీతంగా ఏకం చేశారన్నారు బోధనలోని సమదృష్టితో ఎందరినో ఆకర్షించి వీరశైవ మతానికి పట్టం కట్టిన బసవేశ్వరుని ఖ్యాతి కర్ణాటక ఎల్లలు తెలుగు రాష్ట్రాల్లో వ్యాప్తి చెందిందని వీరశైవ లింగాయత్ నాయకులు ఆత్మలింగం .వట్టెం శివకుమార్. వీరేశం. ప్రభులింగం. రామలింగం. పరమేష్. జగదీష్ పేర్కొన్నారు అనంతరం చిన్నచింతకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బసవేశ్వర్ డి జయంతి సందర్భంగా చిత్రపటానికి డిప్యూటీ తహాశీల్దార్. ఎస్.శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది సంజీవులు. రాంబాబు దేశన్న. చెన్నమ్మ కుమారస్వామి. పాష. మాసన్న. కురుమన్న తదితరులు పాల్గొన్నారు

### బసవేశ్వరుడు విశ్వగురు ఉపకులపతి లక్ష్మి కాంత్ రాథోడ్

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం యందు బసవేశ్వరుని జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి హాజరై మాట్లాడుతూ, బసవేశ్వరుడు విశ్వగురువు అని, ఆయన బోధనలు ప్రపంచానికి మార్గదర్శకమని, సమానత్వం కోసం ఎంతో పాటు పడ్డారని, 12 వ శతాబ్దంలో ఉన్న ఎన్నో వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడారని, దయ జాలి కరుణ ను ప్రపంచానికి పరిచయం చేశారని, వచన రచనల ద్వారా జనం మాట్లాడే భాషనే ఆయన రచన భాషగా వాడారని అన్నారు. వక్త డాక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ , దేహమే దేవాలయం అని, కాయకమే కైలాసమని,సాంఘిక విప్లవానికి నాంది పలికారని, మొదటి కులాంతర వివాహం చేశారని, భారతదేశంలో పెనవేసుకున్న కుల వ్యవస్థ నిర్మూలన కోసము అహర్నిశలు శ్రమించారని, ఒకే తల్లి గర్భం నుంచి వచ్చిన స్త్రీ పురుషులలో తేడాలు ఎందుకని, ధనవంతులు నిర్మింతురు దగ్గర గోపురాజులను ధనము లేని బడుగున నేనెట్లు నిర్మించు శివాలయం కోడల సంఘమ దేవా అని భక్తులు అనేవారని, అనుభవమంటప నే నేటి పార్లమెంటు వ్యవస్థకు పునాది అని, పార్లమెంటు శంకుస్థాపన ఉత్సవంలో ప్రధాని మోడీ గారు బసవేశ్వరుని బోధనాలు పునరుద్ఘాటించారారని అన్నారు. ఇంచార్జ్ రిజిస్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ కే ప్రవీణ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్ కుమార్, సీనియర్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ సోమలింగం ప్రొఫెసర్ నాగభూషణం, అంకం భాస్కర్ బషీరాబాద్ అధ్యాపకులు డాక్టర్ నాగ సుధా డాక్టర్ ఎస్అర్జున్ అర్జున్ కుమార్, భూమయ్య శేఖర్ డాక్టర్ రాజశేఖర్, రామ్మోహన్, డాక్టర్ ఎస్ రవికుమార్, రవీందర్ గౌడ్ నాన్ టీచింగ్ ఆర్ వెంకటేశ్వర్లరావు, సూపర్డెంట్ రవీందర్, సంతోష్, నరేష్, సత్యం శ్రీకాంత్, జగదీష్ రామ్మోహన్ పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్‌న్యూస్:** బసవేశ్వర 891వజయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని హిందూపూర్ చౌరస్తాలో బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు బసవేశ్వర విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేరేడ్గమ్ పీఠాధిపతి పంచమ సిద్ధి లింగస్వామి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజుల ఆశి రెడ్డి, సిద్దార్థ్ రెడ్డి,వీరశైవసంఘం అధ్యక్షులు గురు ప్రసాద్, రాజప్ప గౌడ, నారాయణ, పల్లె సురేష్, వెంకట్ రెడ్డి, అమ్రేష్,తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెలికితీస్తా

### - జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్** జడ్చర్ల నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెలికి తీసేందుకు కృషి చేస్తానని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాజాపూర్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ఆయా మండలాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని వెలికి తీసి తిరిగి ప్రభుత్వ భూమిగా కొనసాగేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జాలు చేసి ఉంటే వారంతకు వారే తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పాలని, లేని పక్షంలో వారిని జైలుకు పంపేందుకైనా వెనకాడేది లేదని అన్నారు జడ్చర్ల మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ లో కొనసాగుతూ బిజెపికి ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులకు ఎవరు లంచాలు ఇవ్వకూడదని అధికారులు లంచాలు అడుగుతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాగే విద్యుత్ బిల్లులు చెల్లించాలని అధికారులు ఎవరైనా తమ తమ ఇంటి ముందుకు వస్తే తమ ఎమ్మెల్యే కడతారని చెప్పాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
## - ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన 2001-02 మాందాపూర్ పూర్వ విద్యార్థులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** 2001-02 సంవత్సరంలో వనపర్తి మండలం మాందాపురం గ్రామంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. దాదాపు 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒక వేదిక పైకి చేరి సందడి చేశారు. ఒకరికొకరు యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందంగా సందడి చేశారు. పాఠశాలలో హింది ఉపాధ్యాయురాలైనా కవిత టీచర్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని పూర్వ విద్యార్థుల కష్ట సుఖాలలో బాల్య మిత్రులు పాల్పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## పల్లె ప్రకృతి వనంలో నీటి ఎద్దడి నివారణకు కృషి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ :** రాజాపూర్ మండల కేంద్రం సమీపంలోని మోత్కుల కుంట తండా రోడ్డులో గల పల్లె ప్రకృతి వనంలో నీటి ఎద్దడి నెలకొనడంతో స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం బోరు వేయించారు. దాదాపు రెండు ఫీట్ల వరకు బోరులో నీరు వచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్, పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, గోనెల రమేష్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్దండ :** మండల కేంద్రం లోని ఎమ్మార్సీ పాఠశాలలో 1995- 1999 సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో తమకు చదువులు చెప్పిన గురువులతో సమావేశం నిర్వహించి తమ పూర్వ మధురమధులను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల గురువులు చూపిన ప్రేమను రాగాలను , పూర్తి విద్యార్థులతో కలిసిమెలిసి ఆడి పాడిన ఆటలను గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తీ చేశారు. ఈ సందర్భంగా గురువులను శాలువార్ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల హెచ్ఎం జైపాల్ రెడ్డి , గురువులు పందెం కృష్ణారెడ్డి , కృష్ణా రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మల్లేష్. రామకృష్ణ , సురేష్ , రావుఫ్ , ఆనంద్, మంజుల ,రాజు, స్వప్న, మల్లేష్, శ్రీను, కృష్ణ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ధరూర్ జెడ్పిటిసి పద్మ వేంకటేశ్వర రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెడ్పిటిసి పద్మవెంకటేశ్వర రెడ్డి, హాస్పిటల్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జాంపల్లి భరత సింహారెడ్డి, పాగుంట అశోక్ తదితరులు చేరారు.

# గత అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ బహుజనలోని మోసగించిన ప్రవీణ్ కుమార్

### - బహుజనవాదాన్ని తుంగలో తొక్కి బీఆర్ఎస్ లో చేరాడు. - ప్యాకేజీ ప్రవీణ్ కుమార్‌ను నమ్మకండి

### - దర్శన్ వినోద్ జేపీసీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిర్పూర్ నియోజక వర్గంలో బీఎస్పీ పార్టీ తరుపున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి పోటీ చేసిన విషయం మనందరికీ తెలిసిందే.ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వైఖరి చూస్తే , ముఖ్యంగా సిర్పూర్ లో పోటీ చేసినప్పుడు స్థానిక బీజేపీ అభ్యర్థి తో ఆర్థిక చీకటి ఒప్పందాన్నీ కుదుర్చుకుని బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసి , బహుజన వాదాన్ని తున తునకలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జెసి సిర్పూర్ నేత దర్శన్ వినోద్ అన్నారు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.అసలు దళిత, బహుజన జాతులకు పెద్ద ద్రోహి ఈ ప్రవీణ్ కుమార్.దొరలు ఏం ఇచ్చాడో ఈయన ఎంత తీసుకున్నాడో తెలియదు కానీ దొరల గడిలను ఏనుగు పై వచ్చి బద్దలు కొడుతానన్న ఆయన మాటలు నేడు దొరల ఆర్థిక లావాదేవీల వలయంలో ఇరుక్కున్నట్లు మనకు కనిపిస్తుంది. బహుజనుల కోసం తన ప్రాణాలను అయిన ఇస్తాను కానీ డి.ఎస్.పి పార్టీని వీడను అని మాయమాటలు చెప్పి , పాపం సిర్పూర్ యువకులను అమెరికా, ఆస్ట్రేలియా లకు పంపిస్తానని ఎన్ఆర్ఐ ల దగ్గర నుంచి డబ్బులు తీసుకొని గారడి మాటలు చెప్పిన ఈ పిట్టల దొర నేడు తన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం సిర్పూర్ ప్రజలను పుట్టెడు శోకంలో నెట్టేసి నాగర్ కర్నూల్ లో వచ్చి గారడి చేస్తూ , ఎక్కడ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం దొడ్డిదారిలో ప్రయత్నాలు చేస్తున్నా విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను అన్నారు. మిత్రులారా.సిగ్గులేదా అని కేసీఆర్ ను తిట్టిన ప్రవీణ్ కుమార్ సిగ్గు లేకుండా పార్టీ మారవా అని వారు ప్రశ్నించారు.నాగర్ కర్నూల్ బి ఆర్ ఎస్ కార్యకర్తల్లారా మీరు మంచి వాళ్ళే కానీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి మోసగాడని నమ్మకండి దయచేసి ఈయన మోసాన్ని మళ్ళీ మళ్ళీ జరగనివ్వకండ ని.ఈయన ప్రజల కోసం కొట్లాడే ప్రవీణ్ కుమార్ కాదు-ప్యాకేజీ ప్రవీణ్ కుమార్ అని మర్చిపోకండని.ఈనాటి మీడియా సమావేశంలో మీకు ఒక్కటే చెప్పదల్చుకున్న అన్న, నాగర్ కర్నూల్ ప్రజలు చాలా చైతన్యవంతులు కావున గమనించండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి మోసపు రాజకీయ నాయకుల చెవులు పిండి , ముక్కుకు ముక్కుతాడు వేసి ,ప్రజల పదాలకు కట్టి నాగర్ కర్నూల్ పొలిమేర వరకు తరిమి కొట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలను ఓటర్ మహాశయులను రెండు చేతులు జోడించి వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, అరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ పురోభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారికత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ హయాంలోనే మహిళలకు హక్కులు ఏర్పాటు చేయడం జరిగిందని, దేశ పురోభివృద్ధి, మహిళలు ఆర్థిక సాధికారికత కాంగ్రెస్ తోనే సాధ్యమని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాయిన్ పేట,అంబటిపల్లి,లింగాలలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతూ రోడ్ షో, కార్నర్ సమావేశాలను నిర్వహించారు. అనంతరం లింగాలలోని శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మహిళల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ హాయంలోనే మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు, హక్కులు కల్పించబడటం జరిగిందని గుర్తుకు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలనలో ఒకటి మినహా మిగతా 5 హామీలను అమలుపరిచిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోలో దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే ఐదు న్యాయాల జనాకర్షణ పథకాలకు ప్రజలు నిరాజనం పలుకుతున్నారని అందులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, సగం జనాభా పూర్తి హక్కుల ద్వారా మహిళలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి ,ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలవారి ఇచ్చే గౌరవ వేతనాన్ని పెంచుతామని అన్నారు. సావిత్రీబాయి పూలే హాస్టల్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టలు ఏర్పాటు చేస్తామని, దేశవ్యాప్తంగా ఈ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని పార్టీ హామీ ఇచ్చిందని,అందుకు తెలంగాణ రాష్ట్ర పాటుపాడుతుందని తెలిపారు. మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ అనేక హామీలు కాంగ్రెస్ ప్రభుత్వంకు దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందమని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాగ్య భాయ్,మాజీ యంపిపి మంజుల,పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బురదలో వేసినట్లే

### - రాముడిని మొక్కుదాం.... కానీ .... అక్షింతలు వేస్తే సమస్యలు తీరుతాయా
### - గత అసెంబ్లీ ఎన్నికల కంటే మెజార్టీ ఎక్కువగా తీసుకురావాలి
### - కాంగ్రెస్ కు ఓటు వేయండి... మీ ఇంటి పెద్ద కొడుకులా ప్రతి కుటుంబానికి అండగా ఉంటా
### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
### - ఎమ్మెల్యేకు జగత్‌పల్లిలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాల పాటు కుటుంబ పాలనతో ప్రజలను పట్టించుకోకుండా స్వంత లాభం కోసం పని చేసిన బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టి, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆ పార్టీకి ఓటు వేస్తే బురదలో వేసినట్లే నని , అటు రాష్ట్రంలో ఇటు కేంద్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం ఉండదని ఆయన పేర్కొన్నారు. గురువారం రాత్రిపెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల కార్నర్ మీటింగ్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... రాముని పేరుతో ఓట్లు అడుక్కుంటున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. రాముడిని ప్రతి హిందువు పూజించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాముని అక్షింతలు ఎన్నో సంవత్సరాలుగా తలపై చల్లుకుంటున్నామని కేవలం అక్షింతలతో సమస్యలు తీరుతాయా అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీని చిత్తు చిత్తుగా ఓడిస్తే కారు నుజ్జునుజ్జయి ఓనరు ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారని , కారు షెడ్డుకు వెళ్లిందని , మనం మాత్రం అసెంబ్లీకి వెళ్లామని , అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని గెలిపిస్తే తనకు అండగా ఉండి కేంద్రం ద్వారా వచ్చే నిధులను నియోజకవర్గానికి తీసుకురావడానికి వీలుంటుందని తనను ఎలాగైతే ఆదరించి ఓటు వేసి గెలిపించారో అలాగే మల్లు రవిని గెలిపిస్తే మీ ఇంటి పెద్ద కొడుకులాగా ప్రతి కుటుంబానికి అండగా ఉండి ఈ ఐదేళ్ల తో పాటు రాబోయే మరో ఐదేళ్లు సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాత్రి 9:30 గంటలైన జగత్‌పల్లి గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలకడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్, బాలస్వామి నాయుడు, పర్వతాలు యాదవ్, పుట్టలయ్య, పెద్దుప్పరి బీచుపల్లి , అశోక్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి , ఉప్పరి చంద్రయ్య, హరిజన్ చంద్రయ్య, ఎంట్ల రవి యాదవ్, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పోలింగ్ రోజు మే13 న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. ఈనెల13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బసవేశ్వర మహారాజ్ సేవలు మరువలేనివి

## - మాజీ మంత్రి డీకే అరుణ



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** హిందూ ధర్మ స్థాపనలో మహాత్మ బసవేశ్వర మహారాజ్ సేవలు మరువలేనివి అన్నారు మహబూ బ్‌నగర్ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి డీకే అరుణమ్మ. శుక్రవారం బసవేశ్వర మహారాజ్ 891 వ జయంతి సందర్బంగా మహబూబ్ నగర్ పద్మావతి కాలనీలోని బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూధర్మ స్థాపనలో బసవేశ్వర మహారాజ్ సేవలు, కృషి అనిర్వచనీయం అన్నారు. అయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడిచి రామ రాజ్య స్థాపనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో నేను మంత్రిగా ఉన్న హయంలోనే ఈ విగ్రహం ఏర్పాటు చేశాను అన్నారు. ఈ ప్రాంతంలో విరశైవలింగాయత్‌ల ప్రభావం చాలా ఎక్కువ అన్నారు. మా ఇంట్లోను వీర శైవ లింగయ్యత్‌ల ఆచారాలు మా ఇంట్లో కొనసాగిస్తామన్నారు. వీరశైవలింగయ్యత్ వర్గాలకులకు ఏ సమస్య ఉన్న నేను పరిష్కారిస్తాను అని మాట ఇస్తున్నా వీర శైవ లింగయ్యత్‌లు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అని ఆమె అన్నారు. ఈదేశం కోసం జరుగుతున్న ఎన్నికలు ఈ జిల్లాకోసం అరుణమ్మ ఏం చేసారో ? మీకు తెలుసు ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది అని ఆమె అన్నారు.

# బసవేశ్వర జయంతి వేడుకలో వంశీచంద్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ మహత్మ బసవేశ్వర 891వ జయంతి వేడుకలో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ రవికుమార్, ఉమేష్, కార్తీక్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతవాది బసవేశ్వరుడు

## - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కుల మతాలకి అతీతంగా సమాజ సేవ చేసిన గొప్ప మానవతావాది బసవేశ్వరుడని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ కేంద్రంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. లింగ వివక్షను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని అన్నారు. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్ లు రవికిషన్, అనంత రెడ్డి, సీనియర్ నాయకులు రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార ప్రకటనల ప్రచురణకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి

## - జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ బి. యం. సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ హామీలపై ఇరుచుకుపడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీకి చెందిన మాజి జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు స్వగృహంలో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి ఆదేశాను మేర వడ్డేపల్లి రాజోలి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వడ్డేపల్లి వైస్ ఎంపీపీ కొంకల చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాధ్యం కానీ కాంగ్రెస్ హామీలపై విరుచుకుపడ్డారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిసెంబర్ 9 నాటికి ఆరు గ్యారెంటీలు అమలు పరుస్తానని బాసర సరస్వతి దేవి సాక్షిగా బోనగిరి సభలోని యాద్రాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా చెప్పడం జరిగింది, ఇంతవరకు ఏ హామీలు సాధ్యం కాలేదని విమర్శించారు, అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెస్ నాయకులను మించిన వారు లేరు అని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థికి ఓటు వేస్తే రాజ్యాంగం మార్చడం ఖాయమని రాజ్యాంగాన్ని మారిస్తే ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరుగుతుంది అని గుర్తుకు చేశారు, అయోధ్యలో రామమందిరం నిర్మించక ముందే దేశంలో రాముడుకు ఆలయాలు ఉన్నాయని మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అందరం హిందువులమే అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే అల్లంపూర్ అభివృద్ధి చెందుతుందని అన్నారు, ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఈ రెండు రోజులు పాటు కష్టపడి బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేపించేంతవరకు ఓటర్లకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయంలో కెసిఆర్ హరీష్ రావు వాళ్ల సహకారంతో తుమ్మిళ్ల ఇరిగేషన్ తెచ్చుకున్నాం అని తెలిపారు. దొంగ దీక్షలతో తుమ్మిళ్ల ఇరిగేషన్ రాలేదని టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తుమ్మిల లిఫ్టును సాధించుకున్నాం. మన ప్రభుత్వం లేదని కార్యకర్తలు ఆధారపడవద్దని మనకు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజేయుడు ఉన్నారని మన పనులు ఎక్కడ ఆగవని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తే పార్లమెంటులో వినిపిస్తాడు అని అన్నాడు. ఎమ్మెల్యే విజేయుడు మాట్లాడుతు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోకండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చి ఐదు నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంనికి ఓట్లు వేస్తారా, 10 ఏళ్లలో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తారా అని కార్యకర్తలని అడిగాడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మరియు మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని ఎమ్మెల్యే విజయుడు అన్నారు వడ్డేపల్లి మండల వైస్ యంపిపి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్టంలో కెసిఆర్ పాలనలో పదేళలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించడం జరిగింది. అనేకమైన సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రవేశ పెట్టడం జరిగింది .ప్రతి ఒక్క అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అందరిని ఆదుకున్న నాయకుడు కెసిఆర్ ని పేర్కొన్నారు. ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆరు గ్యారెంటిలకు వారంటీ లేని పథకాలు మారాయి .ఎమ్మెల్యే విజయుడుని ఏ విధంగా ఆశీర్వదించామొ అదేవిధంగా మన నడిగడ్డ బిడ్డ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి కూడా ఆశీర్వదించి మే 13వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వడ్డేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

# బసవేశ్వరుని బోధనలు ఆదర్శనీయము



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహాత్మా బసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, కుల రహిత సమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడని మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని కైలాసం గుట్ట వద్ద ఉన్న మహాత్మ బసవేశ్వరుని విగ్రహం వద్ద ఆయన 891వ జయంతి వేడుకల్లో వీరశైవ లింగాయత్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. దానం, ధర్మం, సమ సమాజం కోసం పాటుపడిన సామాజిక వేత్త అని ఆయన అన్నారు. బసవేశ్వరుని సేవలు, 11వ శతాబ్దంలోనే కుల, మత, వర్ణ, వర్గ, స్త్రీ పురుష బేధం లేకుండా సమానత్వాన్ని చాటుకున్నాడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సభ్యులు చంద్ర శేఖరప్ప, శ్రీశైలం, శేఖరప్ప, విశ్వనాథం, రాజశేఖర్, ఈశ్వరయ్య, వినయ్, నందీశ్వర్, రుచిత్, నేహాల్, తదితరులు ఉన్నారు.

# పోలింగ్ బూత్‌లను పర్శిలించిన గ్రామ పంచయతీ ఈవో.సీత నాయక్




**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని.శుక్రవారం.నాడు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సీతా నాయక్ .రాబోయే ఎంపీ ఎలక్షన్లో సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసినయువంటి పోలింగ్ కేంద్రాలను. వరి సిబ్బందులతో కలిసి పరిశీలించారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఓట్లు వేసి ప్రతి ఒక్కరికి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందులకు తెలియజేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757